


# సౌత్యంభోధ అను సత్యంవధ కథ

**ఉపోద్ఘాతం: —**

ఇంద్రుడు అడపాతడపా ప్రాణసంకటంలో పడుతూ ఉండేవాడు. రంభ, ఊర్వశి, తిలోత్తమ, నాట్యంలో పోటీపడి నేను గొప్ప అంటే నేను గొప్ప అని నోటితో యుద్ధానికి దిగేవారు. అల్లాంటి అత్యవసర పరిస్థితుల్లో ఇంద్రుడు ఏ భూలోక చక్రవర్తినో నిపుణిడిగా నియమించి అతని అభిప్రాయం కోరేవాడు భూలోక చక్రవర్తికి, విదేశీ నిపుణిడికిలాగా గ్లామర్, శంఖంలో పోసిన నీటికిలాగా అతని తీర్పుకి విలువ ఉంటాయి లేదూ, అప్సరసలు ముగ్గురిలో ఎవరు అలిగి శాపం ఇచ్చినా నిపుణుడు మట్టికొట్టుకు పోతాడు. కోతికోసం, నిప్పులోంచి జీడిపిక్కలు తీసిన పిల్లిలాగా చెయ్యి కాల్చుకుంటాడు ఆ వినోదం వెయ్యికళ్లతో ఇంద్రుడు చూసి ఆనందించవచ్చు ఇంద్రుడికి పోయేది లేదు

నిపుణులలో కొందరు పులిచర్మం కప్పుకున్న గాడిదలాగా, నైపుణ్యం లేకుండా నిపుణులుగా చెలామణీ అయ్యే పెద్దమనుషులుంటారు. ఉప్పు కప్పురములలాగా వీళ్ళు, నిజమైన నిపుణులు, ఒక్కలాగా ఉంటారు. మరి కొందరు నిపుణులు పక్షపాత బుద్ధితో, ప్రాంతీయ తత్వాలతో, ముఠా రాజకీయలతో సత్యాన్ని వధించి, అబద్ధాన్ని అందంగా చెప్తారు. పురుషులలో పుణ్యపురుషులు వేరయినట్టు నిపుణులందు, విజాయితీపరులు వేరు. కంచుమ్రోగువట్లు కనకంబు మ్రోగునా? మ్రోగదు. కనుక మన దేశంలో వీరికంత రాణింపులేదు.

నిపుణుల గురించి రకరకాల కథలు ఒకమోస్తరు ఉద్యోగస్థులు కల్సుకున్నప్పుడు వినవస్తుంటాయి. ఆ కథలు కొన్ని నేను వినటం అన్ని కథలలోను ఒక జెనరల్ పెటర్న్ గుర్తించటం జరిగింది. అందుకని ఈ కథలు ప్రత్యేకించి ఎవర్ని మనస్సులో పెట్టుకుని వ్రాయలేదు, అందర్ని మనస్సులో పెట్టుకుని మాత్రమే వ్రాసాను. పేర్లు, స్థలాలు అన్నీ కల్పితాలు. అతిశయోక్తులని అలంకార ప్రాయంగా వాడాను.

మనదేశంలో నిపుణులు నిజంగా లేరని, వాళ్లు గొప్ప నివేదికలు తయారు చెయ్యటంలేదని, వాటికి ప్రభుత్వం గౌరవం ఇవ్వటం లేదని నా అభిప్రాయ కాదు. ఈ కథలు నాణానికి రెండోవైపు మాత్రమే చూపిస్తాయి.

**సౌత్యం భోధ అను సత్యంవధ కథ**

ధౌరవ్ రుమతో కబుర్లు చెప్తున్నాడు. అంతకంటె ధౌరవ్, రుమని చూస్తున్నాడు. రుమ కబుర్లు చెప్తోంది అనటం నిజానికి దగ్గరగా ఉంటుంది ధౌరవ్‌కి రుమంటే సాందేష్ అంత ఇష్టం. సాందేష్ తింటూ రుమని చూడటం అంతకంటె ఇష్టం రుమకి ధౌరవ్‌కి గల పలుకుబడి, అధికారం అంటే ఇష్టం. అవి తనకోసం తనవాళ్లకోసం వాడుకోడం మరీ ఇష్టం. రుమ చేస్తున్న ఉద్యోగానికి, ఆమెకున్న అర్హతలకి పోలిక లేదు. అల్లాగే ధౌరవ్ వయస్సుకి అతనికున్న కోరికలకి కూడా పోలికలేదు. ధౌరవ్‌కి మంత్రిపదవుంది. రుమకి వయస్సు అందం ఉన్నాయి. అవి వాడుకోడానికి ఇద్దరికి అభ్యంతరంలేదు. అందుకని రుమ, ధౌరవ్‌కి దక్కితే ఆమె చేస్తున్న ఉద్యోగం ఆమెకు దక్కింది.

రుమ కబుర్లాపి 'ఏం చెప్తున్నాను ?' అని అడిగింది ధౌరవ్‌కి ఆ ప్రశ్నకి జవాబు తెలియదు. కాని ప్రతిప్రశ్నకి జవాబు చెప్పేవాడు మంత్రిపదవిలో ఎక్కువ రోజులు నిలబడలేదు. అతనిన్నిమైళ్లు రుమ కబుర్లు విని ప్రశ్నలకి జవాబు చెప్పటానికి రాలేదు. రుమ అతని చిరాకు గుర్తించి లోపలికి వెళ్లి ప్లేటులో సాందేష్ పెట్టి తీసుకువచ్చింది. ఆ ముక్కలు నోటి కందిస్తూ ధౌరవ్‌తో 'మా అక్కయ్య కొడుకు బౌరుణ్ అయిదేళ్లక్రితం, అంటే లోస్ట్ ఎలక్షన్స్‌లో, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం వేయించి ప్పటినుంచి ప్రొమోషన్ లేకుండా అల్లాగే ఉండి

పోయేవాడు, ఇట్టి [illegible] ఉండగా [illegible]
చెప్పొస్తాను' [illegible]

'అక్కడున్న ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్, ఎవరూ రిటైరవలేదు. కనీసం చచ్చిపోలేదు. మరి బోరుణ్ కి ప్రొమోషన్ రావాలంటే ఎల్లా వస్తుంది?' అని ధోరమ్ ధర్మసందేహం వెలిబుచ్చాడు.

'దేశంలో ఇన్ని కొత్త ఇంజనీరింగ్ కాలేజీలు పెడుతున్నారు కదా! అల్లాంటప్పుడు మన రాష్ట్రంలో మరొకటి పెడితే ఏం పోతుంది?' అని ప్రశ్నించింది రుమ.

కొత్త కాలేజీ పెట్టినా బోరుణ్ కి ప్రిన్సిపాల్ ఉద్యోగం రావాలంటే చాలా కష్టం. ఎన్నో గండాలున్నాయి. ఎంతో కథ నడవాలి. ధోరమ్ కి ఇవన్నీ గుర్తుకొచ్చి మౌనం వహించాడు. రుమ మూతి ముడుచుకుంది, లోపలికి వెళ్ళి అమృతాంజనం తెచ్చుకుంది, కణతలకి రుద్దుకుంటూ కూర్చుంది. దాని అర్థం ధోరమ్ కి తెలుసు అన్నిమైళ్ళ ప్రయాణం చేసివచ్చి వృధాగా వెనక్కి వెళ్ళిపోటం ఆమెకి ఇష్టంలేదు. సరేనన్నాడు. వెంటనే రుమ నవ్వుతో మొహం కడుక్కుని పౌడరేసుకునొచ్చి అతని [illegible]

[illegible]
ధోరమ్ [illegible]
పేరున్న పెద్దఊరు ఆ ఊరువారంతా 'మా ఊరుని రాష్ట్రానికి రాజధాని చేయమని అడుగుతున్నామా? యూనివర్సిటీ పెట్టమని గొంతెమ్మ కోరిక కోరుతున్నామా? ఏం పెద్దకోర్కె మాది! ఓ చిన్న ఇంజనీరింగ్ కాలేజీ పెట్టమంటున్నాం. మీరివ్వకపోతే మేమే డొనేషన్ల కాలేజి పెట్టుకుంటాం'. అంటూ రాష్ట్ర ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చారు. అల్లా వత్తిడి పెట్టమని ధోరమ్‌ఘోష్ సలహా ఇచ్చాడు. ధోరమ్‌ఘోష్‌కి ధర్మమూర్తిగా పేరుంది. అబద్ధం ఆడడన్న అపవాదుంది. వీటన్నింటికిమించి రాష్ట్ర శాసనసభలో మంత్రిపదవి, ఆ పేరున్న ఊళ్లో ధరలు పెరిగే, కొద్ది భూములున్నాయి. సాంకేతిక విద్యామంత్రి, ఇంకో ఊళ్ళో అతని మేనల్లుడి [illegible] మీదుగా ధోరమ్‌ఘోష్ రోడ్డు వేయించే షరతుమీద ఆ ఊళ్ళో ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడానికి ఒప్పుకున్నాడు.

మంత్రులు తల్చుకుంటే పనులాగుతాయా! వెంటనే కమిటీలు వేసారు. ధోరమ్‌ఘోష్ [illegible] ఊరు [illegible]. ధోరమ్‌ఘోష్‌కి ప్రిన్సిపాల్ ఉద్యోగం ఇచ్చారు. అట్టహాసంగా ముఖ్యమంత్రిచేత దానికి శంకుస్థాపన చేయించి ప్రధానమంత్రి పేరుపెట్టారు.

ఆ తర్వాత కాలేజి కట్టడానికి స్టూడెంట్లు రావటానికి కావలసిన నీళ్ళేవి? అన్నప్రశ్న వచ్చింది. 'ప్రపంచం అంతా గ్రౌండ్ వాటర్ అంటూ గంగవెర్రులెత్తుతున్నారు. కనుక దాన్ని టాప్ చేద్దాం' అనుకున్నారు. 'అంతర్జాతీయ భూగర్భజలవిజ్ఞానం'కి చెందిన పెద్దలు ఆ సిద్ధాంతాన్ని హర్షించారు. గొట్టాలేసారు. నీళ్ళుతోడారు. షెహబాష్ అంటే షెహబాష్ అనుకున్నారు.

ఇల్లా ఉండగా ఒకరోజు కాలేజి [illegible] వచ్చిన ఓ రిటైర్డ్ ఉద్యోగి మాటల్లో 'ఈ నీళ్ళు మేము స్నానానికి కూడా పనికి రావని 1930 లో వదిలేసాము!' అంటూ ఆశ్చర్యపోయాడు.

'అప్పుడు భూగర్భ జలవిజ్ఞానం ఇంత గొప్పగా ఉండక పోవటంచేత కాబోలు' అన్న అనుమానం వెలిబుచ్చాడు బోరుణ్‌ఘోష్.

'కాదు. అవన్నీ ఎక్కడో మురుగునీటితో కలుషిత మవుతున్నాయని మా నిపుణు



అన్నారు. మీరు నీటిని బోయోకెమిస్టు చేత పరీక్షింప చేసారా ?' అని అడిగాడు.

'చేయించా. బాగానే ఉన్నాయన్నారు' అని రైల్వే ఉద్యోగికి సమాధానం చెప్పి పంపించేసి, అర్జెంటుగా అమ్మాన్నాడు ఆ నీటిని పరీక్షకు పంపాడు బౌరణ్ గుప్తా. అవి కలుషితమైన నీళ్లన్నాను పరీక్షకుడు. బౌరుణ్ వెళ్ల ధొరవ్ దగ్గర మొత్తుకున్నాడు. ధొరవ్ మాయాబజారులో శ్రీకృష్ణుడిలా చిరునవ్వు నవ్వాడు, 'పోవయ్యా మొషాయి! నువ్వు మరీ పిరికివాడివి. ప్రిన్సిపాల్‌గా ఉండటానికెల్లా పనికొస్తావ్! ఇల్లా అయితే విద్యార్థులు ప్రతి రెండు రోజులకి ఒకసారి స్ట్రైయిక్, వారానికో ఘెరావో చేస్తారు. ఇండియాలో పారిశుధ్యం తక్కువై మనుషులు చస్తూఉంటే ఈ జనాభా ఇంతలా పెరిగేది కాదు. అంటే ఏమిటి ? మనం అందరం గొప్ప ఇమ్యూనిటీగల వాళ్లం అన్నమాట పైగా వయస్సులో ఉన్న విద్యార్థులు రాళ్ల తిని అరిగించుకోగల వాళ్లు. వాళ్లకి నీళ్లో లెక్కా ? నీకు మరీ అంతభయమైతే మీ ఇంట్లో నీళ్ల కాచుకుని తాగండి' అని గట్టిగా మందలించాడు.

బౌరుణ్ అక్కడ నీళ్ల నమిలాడు. కాని ఇంటికి వెళ్లాక నీళ్ల కాచుకుని మరీ తాగాడు. కాలేజీ పెట్టాక ఎంత మందో తలిదండ్రులు తమ కొడుకు లింజనీర్లు కావాలనే కోరికతో వాళ్లనీ ఊరు పంపుతూ వచ్చారు. విద్యార్థు లానీరు తాగుతూ వచ్చారు. ఆరోగ్యవంతులు కనుక ధొరవ్‌సెహెవ్ [illegible] ఎక్కడైనా ఒకళ్లకో ఇద్దరికో పచ్చకామెర్లు, టైఫాయిడ్. డిసెంట్రీ పట్టుకున్న ఊళ్లో హోటళ్ల వాటికి జన్మస్థలాలుగా అనుకునేవా.


కాలేజీ పెట్టిన అయిదో ఏడుమాత్రం వందమందికి ఉన్నట్టుండి పచ్చకామెర్లు వచ్చాయి. దాంతో అందరికి కాచిన నీళ్లివ్వటం, ఉడకేసిన కూరలు పెట్టడం మొదలు పెట్టాం. జబ్బుపడ్డ వంద మందిలో ఒకడికి పరిస్థితి విషమించి పెద్దాసుపత్రికి తరలిస్తుంటే చచ్చిపోయాడు. విద్యార్థులు అంతదాక 'ఏం భయం లేదంటూ' ఆలస్యం చేసిన హాస్టలు డాక్టరుమీద విరుచుకు పడ్డారు. అందుకని ఆ డాక్టరు, ప్రిన్సిపాలు కూడబలుక్కుని మిగిలిన రోగులకి నెలరోజులు సెలవిచ్చి ఇళ్లకి పంపించేసారు. అదిచూసి, కొందరు విద్యార్థులు, వాళ్ళ అమ్మలు పెట్టే అప్పచ్చులు, వాళ్లవీధిలో ఉంటూ తమ హృదయాల్లో దీపాలు వెలిగించిన అమ్మాయిలు గుర్తుకొచ్చి 'మాకూ సెలవియ్యండి. మేము ఇంటికి పోతాం' అన్నారు. అందరు ఇంటికి వెళ్తే కాలేజి మూసేయాల్సివస్తుందని, అప్పుడు నీటిమాట బయటికి వస్తుందని బౌరుణ్ గుప్తా భయపడ్డాడు అందుకని సెలవివ్వలేదు.

విద్యార్థులు [illegible] కరమైన పరిసితుల్లో బుర్ర పాదరసంలా పన్చేస్తుంది. మెస్సునుంచి పసుపు తీసుకుని నీళ్ళలో కలిపి ఆ నీళ్ళు సీసాల్లో తీసుకువెళ్ళి 'మాకు జబ్బుచేసింది. కావాలంటే మా మూత్రం పరీక్షించండి' అన్నారు. వాళ్ళకి నిజంగా ఏమైనా అయితే లేచేది తన టోపుగాని మరోళ్ళదికాదని గుర్తెరిగి డాక్టరు 'చూస్తేనే తెలుస్తోంది. పరీక్షించనక్కరలేదు' అంటూ వాళ్ళను రోగుల పట్టికలోకి జేర్చేసాడు. మెస్సులో పసుపుకి కొదవ లేకపోవటంచేత కాలేజిలో సగానికి సగంపైన విద్యార్థులకి మరో నాలుగురోజుల్లో జబ్బుచేసింది. ప్రిన్సిపాల్‌కి కాలేజీ మూసెయ్యక తప్పలేదు.

పత్రికలు తమ అయిదోపేజీలో ఫలానా కాలేజీ పచ్చకామెర్లరోగం కారణంగా మూసేసారన్న చిన్న వార్త ప్రచురించాయి. అది చూసిన రైల్వేవాళ్ళలో కొందరు 'అందులో ఆశ్చర్యకరమైన విషయం ఏమీ లేదని, ఆ నీళ్ళు కలుషితమైనవి అంటూ సంపాదకులకి ఉత్తరాలు వ్రాశారు. ఆ మర్నాడు ఆ నీళ్ళను ఆ కాలేజీ అధికారులు విద్యార్థులకి తాగేనీరుగా ఇవ్వటాన్ని నిరసిస్తూ సంపాదకుల కుత్తరాలు వ్రాశారు. సంపాదకులు సంపాదకీయాలు వ్రాసారు. 'అయిదేళ్ళుగా విద్యార్థులు తాగుతున్నారు కాని ఎప్పుడైనా ఇల్లా జరిగిందా? ఈసారే ఇల్లా జరిగింది. మేము కమిటీని వేసి అమితుమి తేలుస్తాం' అన్నారు కాలేజి అధికారులు,

కాని ఎన్నికల్లో ధొరవ్‌ఘోష్‌తో పోటీ చేసి ఓడిపోయిన రోయ్ ఊరుకోలేదు. మొషాయిఘోష్‌కి విషయం మొదటినుంచి తెలుసని, తెలిసే ఊరుకున్నాడని; ఆ కాలేజి పెట్టడంవల్ల అతగాడి స్థలాలకి ధరలు పలికాయని దుమ్ము లేవదీసాడు. ఎసెంబ్లీలో ప్రశ్నలు వేసారు పార్లమెంటులో ప్రశ్నలు వేసారు. కేంద్రం రాష్ట్రప్రభుత్వాన్ని వెనకేసుకువచ్చింది.

దానికి నిరసనగా సుమిత్రాఛాటర్జీ నిర



నవ్రతం మొదలుపెట్టింది ధౌరమ్‌ఘోష్ శిరపోసతెత్తి కదలటం మొదలుపెట్టింతట తెలన్నా రక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి పట్టింది కాని ప్రజల విశ్వాసం కూడా పోగొట్టుకోకూడదు అందుకని ఈ విషయ పరిశీలించడానికి ప్రొఫెసర్ ముఖర్జీని నియమిస్తామని ప్రకటించారు ఘోష్‌కి భయ, దానివల్ల ముఖ్యమంత్రిపట్ల కోపం కలిగాయి ఘోష్‌కి వెనకాతల దిమంది సభ్యుల బలం వుంది అందుకని వాళ్ళతో సహా వెళ్ళి అపొజిషన్ బెంచీల్లో కూర్చుంటానని ముఖ్యమంత్రిని బెదిరించాడు ఘోష్ అల్లా చేస్తే శాసనసభలో ముఖ్యమంత్రికి మెజారిటీ పోతుంది అది పోతే పోతుంది దాంతోపాటు ముఖ్యమంత్రి పదవి పోతుంది అది ముఖ్యమంత్రి కిష్టం లేదు అందుకని నీకేం భయంలేదు మామా, వుండు' అంటూ ధౌరమ్‌ఘోష్‌కి కబురు పెట్టాడు

ధౌరమ్‌ఘోష్ భయపడటం సహజమే ఎందుకంటే ప్రొ ముఖర్జీ వాటర్ బార్న్ డిసీజెస్ లో అంటే నీటిద్వారా సంక్రమించే జబ్బుల విషయంలో ఘనుడు ఆయన అందులో పి హెచ్ డి చేసాడు అయన దగ్గ అయిరుగురు ఆ విషయంలో పి హెచ్ డి లు తీసుకున్నారు ఆయన కావిషయంలో అంతర్జాతీయ ఖ్యాతి వుంది అందుకని ఘోష్ భయపడ్డాడు

అయితే ఘోష్‌కి తెలియని విషయ మొకటుంది ప్రొ ముఖర్జీ మొదట్లో తన మెరిట్ చాలారోజులు నమ్ముకున్నాడు కాని ప్రొఫెసర్‌షిప్ రాలేదు తరువాత మెరిట్‌ని వదిలేసి ముఖ్యమంత్రిని నమ్ముకున్నాడు అప్పుడొచ్చింది ప్రమోషన్ అందుచేత అతను ముఖ్యమంత్రికి ఋణపడి వున్నాడు

ప్రొ ముఖర్జీ మూణ్ణెల్లపాటు ఆ నీటిని పరిశీలించి ఆ జబ్బుని పరిశోధించి, తన నివేదిక తయారుచేసారు

ఆ జబ్బు ఏమిటో తెలియదు కాని, పచ్చకామెర్లు కాదు అది దేని ద్వారా వస్తుందో తెలియదుకాని నీటిద్వారా కాదు ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం అందుచేత మా యూనివర్శిటీలో ఈ విషయం గురించి త్వరలో విరివిగా పరిశోధనలు మొదలుపెడ్తాం అంటూ దాంట్లో వ్రాసాడు

అప్పైన ధౌరమ్‌ఘోష్‌కి వెంటనే ఆ కాలేజీలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టకపోతే పరువు దక్కదని చెప్పాడు ఘోష్ ముఖ్యమంత్రితో చెప్పాడు ప్రజావిశ్వాసం చూరగొనాలనే దృక్పథంతో ఆ కాలేజీకి, అవసరం లేకపోయినా ఓ ట్రీట్‌మెంట్ ప్లాంట్ శాంక్షన్ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు

ఘోష్ ఆ కాలేజీద్వారా తను పొందిన లాభం మనసులో పెట్టుకుని వో అయిదు వేలు ఆ ప్లాంట్‌కి విరాళం యిచ్చాడు అప్పైన 'నే నెప్పుడూ మీ మనిషినే' అన్నాడు ఆ ఊరివాళ్ళతో విద్యార్థులు కాలేజీ తెరిచాక ఘోష్‌కి సన్మానం చేసి చప్పట్లు కొట్టారు

(వైవారం / జీడిపిక్క-ల కథ)



ప్రాణం ఉన్న వినాయకుడు''

మదరాసులోని రాజాజీ హాలు ఆవరణలో ఉన్న ఒక చెట్టు మొదట్లో అవతరించాడు ఎందరో భక్తులు ఈయన దర్శనంకోసం ప్రతిరోజూ వస్తూ ఉంటారు చెట్టుకి ప్రాణం ఉంటుంది కాబట్టి ఈ వినాయకుడిలో కూడా ప్రాణం ఉన్నట్లే మరి!

( ఫొటో నఖచిత్రకారుడు శ్రీ సంపత్‌కుమార్ )

## నిప్పురవ్వల కథలు-2

### కె.వి.యస్.శర్మ



# జీడిపిక్కల కథ

జీడిపిక్కలు మంటలో వేసినకోతి, నిప్పులోంచి వాటిని తీస్తే వాటా పెడతా నంటుంది పిల్లితో. పిల్లి కాళ్ళు కాలితే కోతికి నష్టంలేదు. వస్తే జీడి పిక్కలు బయటికి వస్తాయి. కాల్తేపిల్లి కాళ్ళు కాల్తాయి. అక్కడే మనకి కోతి తెలివి తేటలు కనిపిస్తాయి. మనం కోతై నప్పుడు బెంగలేదు. కాని పిల్లి అయినప్పుడు, చేతులు కాలకుండా జీడిపిక్కలు తీయడం వస్తేనే నిప్పుతో చెలగాటం ఆడాలని లేకపోతే గంగప్ప పరువుపోయినట్టే మనదీ పోవునని నీతి. ఎవరా గంగప్ప? ఏమాకథ?

గంగప్ప వో రిసెర్చిలాబ్‌లో పన్చేస్తు న్నాడు. వో డాక్ట్రేటు, డైరెక్టరు పదవి అతని కున్న స్థిరాస్థి. అతని కింద, ఇంగ్లండు, అమెరికా వెళ్ళొచ్చిన చిన్న వాళ్ళున్నారు. వాళ్ళశక్తి సామర్థ్యాలు అతనికున్న చరాస్తి. అతనికి అంతర్జాతీయ రంగంలో బోల్డుపేరు, ఉధృతంగా ప్రతిష్ఠ ఉన్నాయి. ఆవన్నీ ఒకఎత్తు అతని కున్న ప్రాంతీయాభిమానం వో ఎత్తు. కాని అదెప్పుడు అవసరం లేక బయట పడలేదు.

ఆ ప్రాంతం నుంచే ఎన్నికై కేంద్రంలో మంత్రిగా ఉంటున్న శివన్న తన నియోజక వర్గంలో వోటర్లకి చాలా వాగ్దానాలు చేసాడు. అందులో ఆ ప్రాంతానికో రేవు పెట్టిస్తానని, దాన్ని ఉపయోగించ టానికి వీలుగా రైళ్ళు వేయిస్తానని చేసిన వాగ్దానం చాలా ముఖ్యమైంది. వాటి వల్ల ఆ ప్రాంతంలో చాలా ఉద్యోగాలు పుడతాయని,

అవన్నీ అక్కడున్న వారికి దొరుకుతాయని ఆశపెట్టాడు. అందుకని వోటర్లు అతను మంత్రయ్యాక నిల్దీసారు. అతనిక్కావలసిందదే. ఆ ఊరు పెరిగితే, అతనికున్న ఆస్తి విలువ పెరుగుతుంది. అందుకని 'మా రాష్ట్రానికోరేవూ లేదు' అంటూ కేంద్రంలో వో రికార్డు అరిగేదాకా వేసాడు. కేంద్రం మౌనంగా ఊరుకుంది. మౌనం అర్ధాంగీకారం అన్న అర్ధం చెప్పి రాష్ట్రాన్ని వో బృహత్పథకం తయారు చెయ్యమన్నాడు.

రాష్ట్రం ముందుగా ఆ ఊరు అన్ని విధాల అందమైన ఊరు, అద్భుతమైన ఊరు అని, అక్కడ పోర్టుఉంటే, ఎగుమతి దిగుమతుల ఖర్చులు తగ్గుతాయని, కాలం కలిసి వస్తుందని వో విజ్ఞప్తి కేంద్రానికి పంపింది. ఆపైన ఆ పోర్టుకి కావలసిన హంగులమీద నివేదికలు తయారు చేయించింది. ఆ పోర్టునుంచి ఢిల్లీ దాకా రైళ్లు ఆ ఊళ్లో మనుషులు తాగటానికి గంగా కావేరి లింకు నుంచి నీళ్లు, వో అయిదు నక్షత్రాల హోటలు, వో చిన్న ఎయిరోడ్రోమ్, పోర్టంటూ ఎల్లాగో ఉంది కనుక చిన్న సైజు నోడలు తయారుచేసే కర్మాగారం దానికి కావలసిన ఉక్కు తయారు చేసేందుకుగాను, ఆ ఊరికి నూరుమైళ్ల దూరంలో ఉక్కు కర్మాగారం...ఇల్లా ప్లాను విస్తరించుకుంటూ పోయింది. ఈ ప్లాను విషయం కదుపుతూ శివన్న 'వాట్ ఆర్‌వుయ్ వెయిటింగ్ ఫర్?' అని తొందర పెట్టాడు కేంద్రాన్ని. కేంద్రం నవ్వింది.

'ఆలూలేదు, చూలూలేదు. ఆ ఊళ్లో రేవు పెట్టాలంటే ఎల్లా? ముందుగా మీ ఊరు రేవుగా పనికొస్తుందని తేలాలికదా? అందుకని నిపుణుల అభిప్రాయం అడుగుదాం వాళ్లు సరే అంటే...పాకలామ్' అన్నది కేంద్రం.

అక్కడ నేలగట్టిదనం పరీక్షించాలని, కెరటాల ఉధృతాలు కొలిచి ఇసుక మేట వెయ్యగుండా చెయ్యటానికి ఖర్చు పెట్టాల్సిన మొత్తం, మేటవేస్తే డ్రెడ్జి చెయ్యటానికి అయ్యేఖర్చు అవీ లెక్కగట్టి నివేదిక తయారు చెయ్యమని ప్రభుత్వం గంగప్పని కోరింది. ఆలాబ్‌కి ప్రభుత్వం గ్రాంటు లిస్తోంది. ఆలాబ్ సైటుకి దగ్గరలో ఉంది. ఆలాబ్‌నిండా నిపుణులున్నారు. ఇది సాధారణంగా వాళ్లు చేసే రిసెర్చికి సంబంధించిన పనికాదు కనుక ప్రభుత్వం 'సంప్రదింపుల ఖర్చు' భరించాలని గంగప్పకోరాడు. కన్‌సల్టేషన్ పేరుతో ఎక్స్‌పర్టైజు అమ్మకోడానికి కొన్నిచోట్ల వీళ్లన్నాయి. గంగప్ప అదేవాడుకో దల్చుకున్నాడు.

గంగప్పతో కేంద్రం సంప్రదిస్తోందని తెలుసుకుని శివన్న ఆలాబ్ ఉన్న ఊరు వైపుకి టూర్ వేసుకున్నాడు. చుట్టపు చూపుగా ఆలాబ్‌కి విజిట్ పేచేసాడు. అక్కడున్న వాళ్లు అతనికి వాళ్లు చేస్తున్న ప్రయోగాలు చూపించారు. శివన్న అవసరం ఉన్నచోట, లేనిచోట కూడా అర్ధమైనట్టు తలాడించాడు 'ఇన్నాళ్ల బట్టీ రిసెర్చి చేస్తున్న మనకే మనం ఏం చేస్తున్నామో అర్ధమై చావటంలేదే! ఇతగాడికి అర్ధమైందంటున్నాడేమిటె' అని అమెరికా అవీ వెళ్లొచ్చిన సైంటిస్టులు నవ్వుకున్నారు. ఒకచోట ఒకరకం పునాదులను చూపిస్తూ 'ఇవి పైల్సు...' అనివాళ్లు చెప్పబోతుంటే 'నాకు బొత్తిగా పైల్సంటే తెలియదనుకున్నారా! బలే వాళ్లే! అవొస్తే ఎంతలా నొప్పెడ్తాయో అనుభవిస్తున్న నాకు తెలియదా' అన్నాడు శివన్న అక్కడున్న జనాభా బిక్క చచ్చిపోయారు. వాళ్లకి తెల్సిన అమెరికాలో అందరికి అన్నీ తెలియక్కరలేదు. అందుకని తెలియని విషయాలు తెలియవని ఒప్పేసు కుంటారు. ఇండియాలో మంత్రులకి, పాఠకుల ప్రశ్నలకి జవాబు లిచ్చే వాళ్లకి అన్ని విషయాలు తెలియాలి. ఆ విషయం వాళ్లకి తెలియక బిక్క చచ్చిపోయారు. గంగప్ప అందరికంటే ముందు తెలివి తెచ్చుకుని 'ఒకసారి మా మావయ్యకి పైల్సొచ్చి నప్పుడు'— అంటూ సంభాషణని అటువైపు మళ్లించాడు.

శివన్న వెళ్తూ వెళ్తూ 'మీరంతా దేశం బాగుకోసం కష్టపడి పని చెయ్యా'లన్న సందేశం ఇచ్చాడు. ఆ సాయంత్రం వో వ్యాపారి శివన్న గౌరవార్ధం విందు ఏర్పాటు చేసాడు. ఆ విందుకి శివన్న చెప్పి ఆ వ్యాపారి చేత గంగప్పని పిలిపించాడు. ఆ విందుకి శివన్న ఆంతరంగికులు మాత్రమే పిలవబడ్డారు.

గంగప్ప ఆ పార్టీకి వెళ్లి, అక్కడ జేరిన పెద్దమనుషు లందరు మందు పట్టిస్తుంటే కంగారు పడ్డాడు. గంగప్పకి అలవాటు లేకకాదు. అతనికి ఇంగ్లండులో మొదట అదే అబ్బింది. కాని దేశంలో అప్పటికింకా ప్రొహిబిషనుంది. ఒక రవుండు వేసుకున్నాక కాస్త జంకు తగ్గింది. రెండో డోసుకి అందరితో ఫ్రీగా నవ్వ సాగాడు. మూడో డోసు కూడా పడ్డాక శివన్న బుజం మధ్యలో చనువుగా ఒకసారి తట్టి మరీ చెప్పాడు. శివన్న గమనిస్తున్నాడు.

భోజనా లయ్యేసరికి పరిచయం మరింత పెరిగింది. ఆ తరువాత కార్యక్రమంలో ఒక వర్ధమాన నాట్యతార నాట్యం ఉంది. ఆ అమ్మాయి జావళికి అభినయం చెయ్యటం మొదలు పెట్టింది. కృష్ణుడు వేషం కట్టిన అమ్మాయి, మొదటి అమ్మాయి వంటిమీదున్న బట్టలు లాగి పారెయ్యటం మొదలు పెట్టింది. శివన్న హోటళ్లకి వెళ్లి స్ట్రిప్‌టీజ్‌లు చూడడు. అతను పబ్లిక్కుగా నీతిబాహ్యమని అందరు అనుకునే పనులు చెయ్యడు. ఆంతరంగికులు మధ్య వున్నప్పుడు శివన్న చాలా సరసుడు. ఆనాట్యం తదేకంగా చూస్తున్న గంగప్ప నీసారి శివన్న చాలా చనువుగా వో చరుపు చరిచాడు. గంగప్ప ప్రపంచంలోకి వచ్చాడు.

'చూడండి గంగప్పగారు! మనప్రాంతం చాల వెనుకబడి వుంది' అంటూ నాంది పలికాడు.

'ఇన్నాళ్లకైనా కేంద్రం దృష్టిలో మన ప్రాంతం పడింది. అంతేచాలు. ఎప్పటికో అప్పటికి అభివృద్ధి పొందుతుంది' అన్నాడు గంగప్ప సంతృప్తిగా. ఆ సంతృప్తి విందు వల్ల జనించిందేమో అన్న అనుమానంకొద్ది శివన్న.

'ఇల్లు అలకగానే పండుగ కాదుకదా! ఆ రేవు శాంక్షనవాలి. అంటే మీరు అది మంచిరేవని నిర్ధారణ చేస్తూ రిపోర్టు పంపాలి. అల్లా మీరు పంపడానికి మీకు మనప్రాంతంమీద యదార్ధమైన అభిమానం ఉండాలి.'

'అభిమానం కేం తక్కువలేదు శివన్న గారు...'

'అయితే ఆ బాధ్యత మీమీద పెడుతున్నాను. మీకు తప్పదు. మీరు కాదనకూడదు' అన్నాడు బలవంతపెడుతూ శివన్న.

'లాబ్ అంటే నేనొక్కడినేకాదు కదా! ఎంతోమందున్నారు. వాళ్లందరిని ఒప్పించాలంటే చాలా ఖర్చవుతుంది. ఆ ఖర్చు నల్లటి

డబ్బుగా కాకుండా తెల్లగా సంప్రదింపులకి ఫీజుగా ఇస్తే బావుంటుంది. అది మీరు చేతిలోంచి పెట్టుకో అక్కరలేదు. ప్రభుత్వం పెట్టుకుంటుంది' అన్నాడు గంగప్ప తెలివిగా.

'దాన్దేముంది మీ ఫీజు ఎంతో కాయితం పంపండి. నేను ఓ కె. చేయిస్తాను.' అని భరోసా యిచ్చాడు శివన్న. గంగప్ప సెలవు తీసుకున్నాడు.

లాబ్‌లో మర్నాడు గంగప్ప మీటింగ్ పెట్టాడు. రేవు పెట్టడం విషయంలో కేంద్ర ప్రభుత్వం తమ అభిప్రాయం అడుగుతోందని చెప్పాడు. అతనికింద ఉద్యోగులు గంభీర ముద్ర పట్టారు. అప్పుడు గంగప్ప అందులో డబ్బులు కిడతాయని కేంద్రం బాగానే కన్‌సల్‌టేషన్ ముట్ట చెప్తుందని చెప్పాడు. అప్పుడా ఉద్యోగులు కొంచెం బింకం సడలించి చిరునవ్వు ప్రదర్శించారు. అప్పుడు గంగప్ప ఈ విధంగా ఉపన్యసించాడు.

'ఈ లాబ్‌లో మీరు తొమ్మిదిమంది నేను ఒకణ్ణి ఉన్నాం. మొత్తం పది మందిమి. మనం ఈపని ఎన్నిరోజులు చేస్తే అంతమంచిది. మరీ ఆలస్యం చేస్తే మొదటికే మోసం రావచ్చు. కనుక వో యేడాదిపాటు అది చేద్దాం. అంటే మనం యేడాది పట్టేలా పనిని పెంచాలి. పార్కిన్ సన్ చెప్పిందాంట్లో యేమాత్రం నిజం ఉన్నా పని అదే పెరుగుతుంది. మనం టైమ్ లిమిట్ పెడ్తే చాలు. అందుకని ముందర అవని చేస్తాం. తరువాత మనం గుర్తుంచుకోవాల్సిన విషయం ఇన్‌కమ్ టాక్స్. అదిపోను మన కేమాత్రమైనా మిగలాలంటే మీరు నెలకి రెండువందల చొప్పున నేను నాలుగు వందల చొప్పున ఛార్జి చెయ్యాలి అంటే మనిషికి రెండు వేలా అయిదు వందల చొప్పున తొమ్మిది మందికి ఉజ్జాయింపున ముప్పైవేలు. పోతే మనం పదిమందిమి, ఆఊరు కనీసం నాలుగైదుసార్లు వెళ్లిరావాలంటే వో రెండు వేలు, అక్కడ మెజర్‌మెంట్స్‌కి సాంపుల్ కలెక్షన్‌కి అయిదువేలు...అంటే రమారమి యాభైవేలు.'

గంగప్ప అందరికేసి చూసాడు. సిరిరా మోకాలడ్డుపెట్టువారు ప్రపంచంలో ఉంటారేమోకాని ఆ లాబ్‌లో లేరు. అందరూ ఒప్పుకున్నారు. గంగప్ప ఎస్టిమేట్ పంపాడు కేంద్రం సరేనన్నది. గంగప్ప తనకింద పన్జేసే స్టాఫ్‌ని రెండుగా విభజించాడు. ఆ ప్రాంతానికి చెంది, ప్రాంతీయ అభిమానం కలవారు మొదటి గుంపు. ఆ ప్రాంతానికి చెందినా, ప్రాంతీయ అభిమానాలకి అతీతులు, ఆ ప్రాంతానికి చెందని వారు కలిసి రెండోగుంపు. అయితే గంగప్ప తెలివైనవాడు కనుక ఆ గుంపులకి డాటా కలెక్షన్ గుంపు, డాటా ప్రాసెసింగ్ గుంపు అంటూ పేర్లు పెట్టాడు. తను రెండు గుంపులకి పేరుకి పెద్దగా ఉంటానని చెప్పాడు. అందరు ఆ ఆలోచన బాగుందన్నారు.


ముందర సమాచార సేకరణ బృందంతో సమాలోచనలు చేసాడు. అందరి అభిప్రాయాలు కొంత తెలిసాక, తమ ప్రాంతానికి ఆ రేవు ఎంతముఖ్యమో అది లేకపోతే అభివృద్ధి ఎల్లా ఆగిపోతుందో నచ్చ చెప్పాడు. అందరు 'మరే' అన్నారు. 'అయితే ఆ ఊర్లో రేవు పెట్టేలా చూడాల్సిన బాధ్యత మనదా ? కాదా ?' అని అడిగాడు గంగప్ప. 'మనదే' నన్నారు. ఆపైన 'దాందేముంది ఎలాంటి సమాచారం నుంచైనా మనకి కావల్సిన రిపోర్టులు వ్రాసుకోవచ్చు కదా ! ఒకే డాటాతో రెండు పరస్పరం విరుద్ధమలైన సిద్ధాంతాల్ని సమర్థించచ్చు అన్న విషయం మన అందరికీ తెలిసిందేకదా, ఎందుకు మీరంతగా బెంగ పడుతున్నారు బాస్ !' అని అడిగారు అభిమానులు.

'మీలాంటి అమాయకులు ప్రపంచంలో ఎల్లా నెగ్గుకొస్తారా అని బెంగపెట్టుకుంటున్నాను. ప్రపంచంలో అందరు మీలాగా సరిగ్గా ఆలోచించ గలిగినవారే ఉంటే ఏ బెంగా ఉండదు. ఆ రెండో గుంపులో ఉన్నవారిలో కొందరికి మన ప్రాంతం అభివృద్ధి చెందటం ఇష్టంలేదు. వారు రాసే రిపోర్టు మనకి అనుకూలంగా ఉండచ్చు, ఉండక పోవచ్చు' అన్నాడు గంగప్ప భారంగా.

'ఆ గుంపుకి మీరే తలకాయకదా ?' అంటూ అభిమానులు అనుమానం వెలిబుచ్చారు.

'అయితే వారు తయారు చేసిన రిపోర్టు నేను మారిస్తే, అది ప్రాంతీయ దురభిమానంతో చేసానంటారు' అన్నాడు గంగప్ప.

అందరు నిశ్శబ్దం వహించారు. అందరికి గంగప్ప సూచించకుండా సూచించినది



తెలుస్తూనే ఉంది కాని బయటకంటే 'ఛ నేన్నదిదికాదు' అన్నో అంటాడని భయపడ్డారు వుయ్‌విల్ డూ అవర్ బెస్ట్' అన్నారు 'అనుకూలమైన రిపోర్టు రాయటానికి పనికొచ్చే అనుకూల సమాచార సేకరణ తయారుచేస్తే పోలా' అని మనస్సులో అనుకున్నారు

'మీరు ఆ ఊళ్లో రేవు ఎందుకు పెట్టాలో చెప్పడానికి అనుకూలమైన సమాచారం కోసం వెయ్యికళ్లు పెట్టి వెతకండి లొసుగులకోసం వెతక్కండి అవి వెతకడం మొదలుపెడ్తే దానికి అంతుండదు మట్టి సాంపుల్స్‌లోకల్లా గట్టివితెండి కెరటాల ఉధృతం, ప్రవాహవేగం అనుకూలంగా ఉన్నప్పుడే కొలవండి మిగతా అప్పుడు కాఫీ హోటళ్లకిపోయి కాఫీ తాగండి వీలు కానిచోట కొలతలు సాధ్యం కాలేదని నిర్మొహమాటంగా రాయండి' అంటూ గంగప్ప 'లంబా ! జంబూ ! విజృంభించండి' అన్న మాయాబజారులో ఘటోత్కచుడి ధోరణిలో వాళ్లని ఆ ఊరుమీదకి కొలతలకోసం తోలేసాడు

అభిమానులు చూసి రమ్మంటే కాల్చి వచ్చారు మట్టి సాంపుల్స్‌లో అన్ని గట్టివే తెచ్చి, స్ప్రింగ్స్ కొలిచి, కొలిచినదానికి మరికొంచెం కలిపి వేసారు కెరటాల ఉధృతం తక్కువ ఉన్నప్పుడు కొలిచి ఆ కొలిచిందానికి కొంచెం తక్కువ రికార్డు చేసారు ఆరు నెలలయ్యేసరికి ఈ సమాచారం రెండోగుంపు కిచ్చారు ఆ సమాచారాన్ని పరిశీలించి, అది అసంపూర్తిగా వుందని గుర్తించినా, తమకు లభ్యమైన లిమిటెడ్ డాటా బట్టి చూస్తే రేవును ఆ ఊళ్లో పెట్టకూడదు అని చెప్పడానికి ఏ ఆస్కారము కనిపించడం లేదని, పెట్టాలి అని చెప్పడానికి చాలా ఆస్కారం ఉందని, ఉదాహరణకి ఆ ప్రాంతం చాల వెనకపడ్డ ప్రాంతమని, రెండో గుంపు పదకొండు నెలలయ్యేసరికి రిపోర్టు వ్రాసి గంగప్ప కిచ్చారు గంగప్ప దాన్ని తీసుకుని ఇంగ్లీషులో మార్పులు చేస్తున్నానని చెప్పి 'మేము అక్కడ రేవు పెట్టవచ్చునని దృఢంగా నమ్ముతున్నాము' అంటూ మార్పుచేసి ఏడాది అయ్యేసరికి కేంద్రానికి పంపించాడు అది పంపుతూ కంట్రాక్టర్లు మాట వరుసకి ఇసకలో సిమెంటు కలిపి కట్టిన కట్టడాలే నిలుస్తున్నాయే దీనికి తోకా ఉండదు, అనుకున్నాడు గంగప్ప

రిపోర్టు అందిన యేడాదికి దాన్ని కేంద్రం ఆమోదించింది ఆపైన మరో యేటికి ఆ పోర్టులో పని మొదలైంది వేసిన పునాదులు దిగిపోయాయి సముద్రంలో బ్రేక్‌వాటర్స్ కట్టడానికి కాను వేసిన పెద్దరాళ్లు కొట్టుకు పోయాయి ఇసక విపరీతంగా మేట వేసింది పార్లమెంటులో ఈ విషయంమీద గొడవైంది మేము నిపుణుల సలహా ననుసరించే అక్కడ రేవు కట్టడానికి పూనుకున్నామని అంది కేంద్రం న్యాయవిచారణ జరగాలని పై ప్రాంతాలవారు పట్టుపట్టారు గంగప్పని విచారించారు 'మా లాబ్‌లో అన్ని ప్రాంతాల మనుషులు ఉన్నారు ఆ రిపోర్టు పక్షపాత బుద్ధితో తయారు చేసింది కాద'న్నాడు

ఎటూ తేలక రామనాథన్, రంగనాథన్ అనే నిపుణులను గంగప్ప తయారు చేసిన నివేదికను, సేకరించిన సమాచారాన్ని పరిశీలించవలసిందిగా కోరారు వారు ఆ విషయాన్ని ఓ మూడునెలలు క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమాచార సేకరణ, అసంపూర్తిగా ఉందని, అది కావాలనే అల్లా చేసారని నమ్మటానికి అవకాశం ఉందని, ఆఖరికి ఉన్న సమాచారం కూడా అంత దృఢంగా అక్కడ రేవు పెట్టవచ్చునని నమ్మేలా లేదని అన్నారు వాళ్లని అల్లాంటి రిపోర్టు వ్రాయమని మరో ప్రాంతం వాళ్ళు వత్తిడి పెట్టారని గంగప్ప అన్నాడు

సాంకేతిక ప్రపంచంలో గంగప్ప కున్న మంచిపేరు మట్టి కొట్టుకు పోయింది ఆ ప్రాంతానికి రేవు లేకుండా పోయింది శివన్నకి మాత్రం మంత్రి పదవి పోలేదు నీతేమిటి? నిపుణుల కన్నా రాజకీయ నాయకులు తెలివైనవారు నడిపించెడి వాళ్లు వాళ్లు, నడిచెడువారు వీళ్లు

(పైవారం [illegible] వాసిన నీరు కథ)



శ్రీ వెంపటి చినసత్యం బృందంతో విదేశాలలో కూచిపూడి నృత్యప్రదర్శనలిచ్చిన కుమారి శోభానాయుడు



# నిపుణుల కథలు-3

# శంఖంలో పోసిన నీరు కథ

కె.వి.యస్. శర్మ

బావులదగ్గర, కొళాయిలదగ్గర మనం ఏం చేస్తాం? కాళ్లూ చేతులు కడుక్కుని, పుక్కిలించి ఉమ్మేసి, తాగినన్ని నీళ్లు తాగి మిగిలినవి పారబోస్తాం. అదే గుళ్లో తీర్థం పూజారి ఉద్ధరిణిలో బంగా రంలాపోస్తే కళ్లకద్దుకుని ఆ పైన లోపలకి పుచ్చుకుని, ఆ తడి చెయ్యి నెత్తికి రాచు కుంటాం. భక్తి లోపించినచోట తీర్థం, శంఖంలో పోసిన నీరవుతుంది.

ఒక పాత యూనివర్సిటీలో, ఇంజి నీరింగ్‌లో రిసెర్చి స్కాలర్స్ కొత్తగా పి. హెచ్.డి. లకి థీసిస్‌లు సబ్మిట్ చెయ్యటం మొదలుపెట్టారు.

అంతవరకు ఇంజినీర్లకి ఉద్యోగాలు అడక్కుండా వస్తూ ఉండేవి. ఫైనలియర్ లోనే, చదువు పూర్తికాకుండానే పెద్ద కంపెనీలవాళ్లు, నేవీవాళ్లు, రకరకాలవాళ్లు గద్దల్లా తన్నుకు పోయేవారు. అబ్బాయికి డిగ్రీవస్తే ధర పెరుగుతుందని రాకముందే పిల్లనివ్వాలని ఆడపిల్లల తండ్రులు హడావిడి పడుతూ ఉండేవారు. మేనమావలు సంబంధం పైకి పోనివ్వకుండా కాపలా కాస్తూ ఉండే వారు. అవి ఆడపిల్లలు ఇంజనీర్లని తప్ప పెళ్లాడనంటున్న బంగారపు రోజులు. ఆ రోజుల్లో అమెరికాల్లో స్కాలర్‌షిప్స్ రావటం సులభంగా ఉండేది. ప్రభుత్వం స్వంత ఖర్చుతో విదేశాల్లో చదువుకోనిచ్చేది. ఆ రోజుల్లో గుంటూరునించి థామస్ బి. యి. చదవటానికి అమెరికా వెళ్లిపోయాడు.

రోజు లొకరీతిన ఉండవుకదా! ఇంతలో వియత్నాం యుద్ధం వచ్చింది. అమెరికా తన డబ్బంతా అందులో ఖర్చుపెట్టడం మొదలు పెట్టింది. దాంతో ఇండియన్స్‌కి అమెరికాలో స్కాలర్‌షిప్పులు రావటం మానే సాయి. అందుకని కొంతమంది పి. హెచ్.డి లు చెయ్యాలన్న ఉబలాటంతో ఇండియాలో పేరున్న కొన్ని పాత పెద్ద యూనివర్సిటీల్లో జేరారు. చేరిన కొద్దిరోజులకది తమాషా కాదని గుర్తించారు. డిస్కస్ చేద్దామంటే గైడుకి సబ్జెక్టు రాదు, ఎక్స్‌పరిమెంట్లు చేద్దామంటే పరికరాలులేవు. అందుచేత విఘ్నాయాస సంత్రస్తులై మధ్యలో రిసెర్చి వదులుకుని ఉద్యోగాల్లో జేరిపోయారు. అయితే మధ్యలో కొన్నాళ్లు రిసెర్చి వెలగ బెట్టడంచేత క్లాస్‌మేట్స్‌కి సర్వీస్‌లో జూని యర్స్ అయిపోయారు.

ఈలోగా ఎమ్. ఇ. చేసినా ఉద్యోగాలు రావటం మానేసాయి. బి.యి. లు రోడ్డు పట్టారు. పత్రికల్లో కార్టూన్లు రావటం మొదలుపెట్టాయి. మేనమావలు అబ్బాయి కుద్యోగం దొరకనీ అంటూ దాటవేస్తున్నారు. అమ్మాయిలు ఇంజనీర్ల సంబంధం మా పెత్తితే ను య్యోగొయ్యో చూసుకుంటా మంటున్నారు, ధైర్యవంతులైనఅమ్మాయిలు 'చేసుకోము' అని ఇంట్లోఉన్న కుండలు బద్దలుకొట్టి మరీ చెప్తున్నారు.

ఇల్లాంటి అరాజక పరిస్థితుల్లో, రిసెర్చి స్కాలర్స్ పద్మవ్యూహంలో చిక్కుకుని, గతి లేక ఏదో విధంగా రిసెర్చినో కొలిక్కితెచ్చి థీసిస్సులు సబ్మిట్ చేసారు. వీళ్లిల్లా చేస్తా రనటానికి రెండేళ్ల ముందర నరసింహారావు రిసెర్చికి చేరాడు.

మొదటి బాచీవాళ్లు థీసిస్ సబ్మిట్ చెయ్యగానే ఆ యూనివర్సిటీకి వాటినేం చెయ్యాలో తెలియక ఏం చెయ్యమని ప్రొఫె సర్లు నడిగింది. వాళ్లు మాకు వాట్లో ఏముందో తెలుసుకనకా వాటినేం చెయ్యాలో తెలియడానికి అని మనసులో అనుకున్నారు. అందులో ఒక వర్గంవారు తమ స్నేహితు లని, చుట్టాలని ఎగ్జామినర్స్‌గా సూచిం చారు. రెండో వర్గంవాళ్లు ఆ ఫీల్డులో పనిచేసిఉన్న ఇండియన్ ప్రొఫెసర్లను పరీక్ష కులుగా సూచించారు.

మొదటి వర్గంవారు నెల తిరక్కుండా, ఆ థీసిస్ వర్క్‌ని సూపర్‌వైజ్ చేసిన ప్రొఫెసర్ ఇంద్రుడు చంద్రుడు అని పొగిడి అల్లాంటి వాడికింద పన్చేసిన విద్యార్థి సబ్మిట్ చేసిన థీసిస్‌లో తప్పులుండవని,

అందుకని అది చూడక్కర్లేదని డిగ్రీ ఇవ్వచ్చునని చూడకుండా రిపోర్టులు వ్రాసి పంపించారు.

రెండో వర్గం పరీక్షకులు 'ఈ విషయంలో తుదిమాట అంతకు పూర్వమే మేము చెప్పాము. ఇందులో కొత్తగా చెప్ప దగ్గ విషయం ఏముంది? ఏమిలేదు' కనక సదరు కాండిడేట్ చెప్పలేదు. పైగా ఆరోపేజీలో ఆల్ఫాకిచ్చిన కొమ్ము పొడుగు సరిగ్గాలేదు. ఇల్లాంటి తప్పులు ఈ రిపోర్టుకి ఎటాచ్ చేసిన వందపేజీల అపెండిక్సులో చూపబడ్డాయి. చివరిమాటగా, ఆ కుంపట్ల రోజుల్లో మేము చేసిన రిసెర్చి క్వాలిటీ కూడా ఈ పుష్ బటన్ రోజుల్లో ఉన్నట్టులేదు. కనక ఇతగాడికి డిగ్రీ అనవసరం' అన్న ధోరణిలో తమ రిపోర్టులు పంపారు.

అయితే రెండు వర్గాలవారు కూడా 'ఈ ఎక్స్‌పరిమెంట్‌లో ఈలోపం ఉంది ఈ తర్కం అద్భుతంగా ఉంది. ఈ విషయాన్ని కూడా స్టడీచేసి ఉంటే బాగుండేది' లాంటి సద్విమర్శ చెయ్యక పోడంతో ఆ యూనివర్సిటీ అధికారులు, ఆపైన థీసిస్‌లను విదేశీ నిపుణులకి పంపాలన్న నిర్ణయానికి వచ్చారు.


ప్రపంచంలో ప్రతి నిర్ణయం లాగానే ఇది మొదట్లో ఒక లక్ష్యసాధకి చేసుకున్న నిర్ణయం. అది మంచి క్వాలిటీ థీసిస్సులు మాత్రమే డిగ్రీలు పొందగలగాలన్న సదుద్దేశమే కారణం. అయితే కాలక్రమేణ వర్ణవ్యవస్థలాగా మూఢాచారమై పోయి ఎగ్జామినర్ అయితేచాలు నిపుణుడ వక్కర లేదు ఇండియన్ నిపుణుడైనా పనికిరాడు అన్న విపరీతార్థానికి దారితీసింది. మామూలుగా మహాత్ము లుద్భవిస్తేగాని మూఢాచారాలు పోవు. ఆ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్, మహాత్ముడుకాడు! అందుకని పరిస్థితులు మారలేదు అల్లాంటి గడ్డురోజుల్లో ఏడేళ్లయ్యేసరికి నరసింహారావు థీసిస్ సబ్మిట్‌చేసి మరో రెండేళ్లకి డిగ్రీ కాయితం చేతికి తెచ్చుకుని, దాని సహాయంతో మరో యూనివర్సిటీలో లెక్చరర్ ఉద్యోగం సంపాదించాడు.

ఆరూల్ పెట్టిన ఏడేళ్ళకి విదేశాలకి వెళ్లిన వాళ్ళు, పి. హెచ్. డి చేసి అక్కడ రెండుమూడు సంవత్సరాలు పనిచేసిన థామస్‌లాంటి వారు, ఇండియాకి అసిస్టెంటు ప్రొఫెసర్లుగా, రీడర్లుగా తిరిగొచ్చారు. అలాంటి వారిలో శక్తిలేనివాళ్లు కూడా లేకపోలేదు. కాని థామస్ మంచిపేరు ప్రతిష్ఠ లార్జించుకుని, దేశానికి చేతనైన సేవచెయ్యాలన్న మూర్ఖత్వంతోతిరిగొచ్చాడు. ఇండియాలోనే, థిసిస్‌లు సబ్మిట్‌చేసి విదేశీ పరీక్షకుల చేత భేష్ అనిపించుకున్న నరసింహారావు లాంటివారు లెక్చెరర్లుగా దేశం నిండా ఉన్నారు. అంటే దేశంలో ఎగ్జామినర్సుగా ఉండతగ్గ జనం చాలా మంది తయారయ్యారు. కాని సదరు యూనివర్సిటీ వారు వాళ్ల రూల్స్ మార్చుకోలేదు.

నరసింహారావు ఆరేళ్లు ఆ ఉద్యోగంలో పాతుకు పోయాడు. థామస్ మూడేళ్లు చూసి విసుగొచ్చి కెనడాకి అసోసియేటు ప్రొఫెసర్‌గా వెళ్లిపోయాడు. అతని సలహా వినక పోడంతో నరసింహారావు పాతుకుపోయాడు. ఇందులో కూడా తన్ని ఏల్నాటి శని పీడిస్తోందని గుర్తించి ఏడోఏట అమెరికన్ యూనివర్సిటీలకప్లైచేసి అసోసియేటు ప్రొఫెసర్ ఉద్యోగం సంపాదించాడు. అమెరికాలో ఉద్యోగం రాగానే హడావిడి పడి ఆ యూనివర్సిటీ వాళ్లు అతన్ని రీడర్‌గా ప్రొమోట్ చేసారు. అయినా లెక్క పెట్టకుండా పెద్దల మాట పెడచెవిని పెట్టి స్టేట్స్‌కి వెళ్లిపోయాడు నరసింహారావు.

ఇల్లా నరసింహారావు, థామస్ అనే రెండు బ్రెయిన్లు అమెరికాకి డ్రెయిన్ అయిపోయాయి. ఆ మరుసటేడు మనం కథ చెప్పుకుంటున్న పేరున్న పాత యూనివర్సిటీలో నారాయణన్ అనే బడుద్దాయి, 'నే తాళజాల, నాడిగ్రీ ఏది?' అంటూ ఆరేళ్లకే హడావిడి పడిపోయి థీసిస్ సబ్మిట్ చేసేసాడు. అతను పరిశోధించిన శాఖ, నరసింహారావ్, థామస్‌లు పరిశోధిస్తున్న శాఖలు ఒకటే కనుక, అతని గైడు వారిద్దరిని పరీక్షకులుగా ఆ యూనివర్సిటీ వారికి సూచించాడు.

థామస్, డిగ్రీలు అమెరికన్‌వి. పేరు అమెరికన్‌ది, ఉద్యోగం అమెరికన్‌ది కనుక ఆలోచించకుండా అతన్ని ఎగ్జామినర్‌గా ఆయూనివర్సిటి వాళ్ళు ఒప్పుకున్నారు. కాని నరసింహారావు విషయంలో టట్ వీల్లేదన్నారు. అందుకని స్టేట్స్‌లో అతను పని చేస్తున్న యూనివర్సిటీలోనే అతని పై ప్రొఫెసర్‌కి పంపించారు, నారాయణన్ థిసిస్ నరసింహారావ్‌కే తెలియగా లేనిది అతని పై ప్రొఫెసర్‌కి తెలియదా ఆ థీసిస్‌లో ఏముందో అన్న ధైర్యంతో. అయితే ఆ



'భానోదయ వేళ' (ఫోటో : శ్రీ ఎ. వి.వి. నరసింగరావు)

# శంఖంలో పోసిన నీరు కధ

ప్రొఫెసర్ పరిశోధిస్తున్న శాఖ అది కాదు, దానికి సంబంధించినదే అయినా.

థామస్ ఆ థీసిస్‌ని శ్రద్ధతో చదివి అందులో బాగోగులను ఎత్తి చూపుతూ నారాయణన్‌కి డిగ్రీ ఇవ్వాలని, అతని కిష్టం ఉంటే అతన్ని తను పోస్ట్ డాక్టరల్ ఫెలోగా తీసుకుంటానని వ్రాసాడు.

నరసింహారావు పన్చేస్తున్న యూనివర్సిటీలో ప్రొఫెసర్ 'ఇదేమిటి ఇది నా ఫీల్డ్ కాదే! ఇది నీఫీల్డ్ కదా! నీకు కాకుండా థిసిస్ నాకు పంపించారే' అని ఆశ్చర్య పోయి ఆపైన నరసింహారావ్‌తో 'నీ కిండియాలో పరిస్థితులు, స్టాండర్డ్స్, అన్నీ బాగా తెలును కదా నువ్వు చదివి చెప్పు' అని అతని సలహా కోరాడు. నరసింహారావ్ ఆ థీసిస్ చదివి ఇండియన్ పరిస్థితుల్లో ఎంత పని చెయ్యటానికి వీలవు తుందో గుర్తుంచుకుని, అంతకంటే ఎక్కువే ఆథీసిస్‌లో ఉందన్న విషయం గుర్తించి ఆమాటే చెప్పాడు ప్రొఫెసర్‌తో.

ఆయన 'నారాయణ థీసిస్‌ని ఈవిధంగా పరీక్షించాను. పరిశోధనాంశంను ఎన్ను కోడంలో అతనికే విధమైన సంబంధం ఉండి ఉండదని, అది కేవలం అతని గైడు నిర్దేశించినదే అయి ఉంటుంది కనుక పరిశోధనాంశం రిలవెంటా కాదా అన్న విషయం వదిలేసి ఆ అంశం స్వీకరించిన విద్యార్థి, అక్కడున్న పరిస్థితుల్లో ఏ క్వాలిటీ పని ఎంత చెయ్యగలడు? అన్న ప్రశ్న వేసు కున్నాను. ఆ పరిస్థితుల్లో నేను నారాయణన్ కంటే అధికంగా చెయ్యగలనని అనుకోను. అందుకే అతనికి డిగ్రీ ఇవ్వాలని గట్టిగా వ్రాస్తున్నాను.

పోతే ఆథీసిస్ మా యూనివర్సిటీలో సబ్మిట్ చేసే థీసిస్‌ల స్థాయిలో ఉందా? అని ప్రశ్నించారు. ఎందు కుండాలి? మా యూనివర్సిటీ మేము కల్పించే అవకాశాలు మీరు మీ యూనివర్సిటీలో కల్పిస్తున్నారా? కాని తమాషా ఏమిటంటే నారాయణన్ థీసిస్‌కి మా యూనివర్సిటీలో ఎగిరి గంతేసి, పి. హెచ్. డి ఇస్తాం. ఇది కేవలం నా అభిప్రాయం మాత్రమే కాదు. ఈశాఖలో పేరు ప్రఖ్యాతులున్న నిపుణుడు ప్రొఫెసర్ నరసింహారావు కూడా అదే మాట అన్నాడు. ఈ రిపోర్టు తయారు చెయ్యడంలో, థీసిస్‌ని పరీక్షించడంలో అతని సహాయం నేను తీసుకున్నాను' అంటూ సుదీర్ఘమైన రిపోర్టు పంపాడు.

ఆవిధంగా నరసింహారావు అభిప్రాయాన్ని ఆ పేరున్న పాత యూనివర్సిటీవాళ్లు కళ్లకద్దుకుని స్వీకరించారు. అదే శంఖంలో పోసిన నీరుకు పట్టే గౌరవం. ఆ నరసింహారావే ఇండియన్ కనుక నిపుణుడు కాదనుకుంది ఆ యూనివర్సిటీ. అయితే అమెరికన్ ప్రొఫెసర్ నిపుణుడన్నాడు కనుక నిపుణుడుగా ఒప్పుకుని ఆ తరువాత థీసిస్ అతనికి పంపింది.

థామస్‌గాని, నరసింహారావుకాని భారత దేశంలో ఉండిఉంటే వాళ్లకీ గౌరవం కలిగేది కాదు. అమెరికా అనే శంఖంలో ఉన్న వారికి అంతా గౌరవమే. ఆ నీరు మళ్లీ ఇండియావస్తే కొద్ది రోజుల్లో మహిమను పోగొట్టుకుని మైలపడిపోతుంది.

నారాయణన్ థీసిస్‌కి అద్భుతమైన రిపోర్టులు వచ్చిన శుభసందర్భంలో ఆ విశ్వవిద్యాలయం విశ్వప్రయత్నంమీద అతగాడికి అసోసియేట్ లెక్చరర్ ఉద్యోగం ఇచ్చింది. అమెరికా వెళ్తే ఇండియా తిరిగి రావటానికి వీలవదని ఇండియాలో అసోసియేటు లెక్చరర్ ఉద్యోగం అమెరికాలో పోస్ట్ డాక్ట్రల్ ఫెలోషిప్ కంటే గొప్పదని అయినవాళ్లు నూరిపొయ్యగా నారాయణన్, థామస్ చేసిన ఆఫర్‌ని వదులుకున్నాడు. అది వేరే కధ.




(పైవారం : పులిచర్మం కప్పుకొన్నగాడిద కధ)

## నిపుణుల కథలు-4




కె.వి.యస్. శర్మ

# పులిచర్మం కప్పుకొన్న గాడిద కథ

✷ ఇందులో పులి నిజమైన నిపుణుడు. పులి చర్మం నిపుణుడన్న పేరు. గాడిద నిపుణుడిగా చలామణి అయ్యే పెద్ద మనిషి. కాని నిపుణుడు కాడీ పెద్దమనిషి!

రావ్‌సింగ్ స్వంత డబ్బులు పెట్టుకుని 1950 చుట్టుపట్ల అమెరికా వెళ్ళొచ్చిన బాపతు. అక్కడనుంచి బొటాబొటి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ తెచ్చుకున్నాడు. డిగ్రీ మాత్రమే తెచ్చుకునుంటే మనం ఈ కథ చెప్పుకోవాల్సిన అవుసరం ఉండకపోను. అమెరికాలో రావ్‌సింగ్ చదువుకునే రోజుల్లో ఒక పెద్ద భారతీయ వ్యాపారి కూతురు,

సాధారణపు అందకత్తె, హాలీవుడ్ చూద్దామని అమెరికా వెళ్ళింది. ఆమెకున్న ఆస్తిపాస్తులు అంచనాకట్టి, నీ మొహం గ్రేస్ కెల్లీ మొహంలా ఉంది. నీ ఫిగర్ అనితా ఎక్బర్గ్ ఫిగర్‌లా ఉంది అని పొగిడి ఆమెను ప్రేమ అనే ఉచ్చులో బంధించి, ఇండియా వెళ్ళాక పరిస్థితు లెల్లా ఉంటాయో అని పెళ్ళి కూడా చేసుకుని అమెరికానుంచి, డిగ్రీతోపాటు పెళ్ళాన్ని కూడా తీసుకుని, ఇండియాకి తిరిగివచ్చాడు. తన కూతుర్ని బుట్టలో పెట్టగలిగిన రావ్‌సింగ్ చాలా తెలివైనవాడై యుండాలని, ఆ వ్యాపారి నమ్మాడు. పైగా తన అల్లుడు చిన్న ఉద్యోగం చెయ్యటం తన పలుకుబడికే అవమానం. అందుకని పెద్ద వ్యాపారి పెద్ద వాళ్ళతో మాట్లాడి రావ్‌సింగ్‌కి భూసంపద శాఖలో పెద్ద ఉద్యోగం వేయించాడు దాని వల్లే దేశానికి ప్రమాదం కలిగింది. కేవలం వ్యక్తిగతమైన, పెళ్ళి అనే చిన్న సంఘటనలమీద, ఒకోసారి దేశానికి చాలా అరిష్టం సంభవిస్తూ వుంటుంది.

రావ్‌సింగ్‌కి చిన్నప్పటినుంచి డిబేట్లలో మాట్లాడే అలవాటుంది. అందుచేత భూసంపద—దాన్ని పోల్చుకోటం లెక్క కట్టటం —వెలికి తియ్యటం అన్న అంశాల గురించి, అమెరికాలో కొందరు పెద్దలిచ్చిన ఉపన్యాసాలనుంచి, యధాతథంగా గ్రహించి ఎడిట్ చేసి రోటరీ క్లబ్బుల్లో, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్‌లో, ప్రైమరీ బాలికల పాఠశాలల్లో అవకాశం వచ్చినచోటల్లా ఉపన్యాసాలు దంచేసాడు. రావ్‌సింగ్‌కి పిల్ల నిచ్చిన మావకి రావ్‌సింగ్ అంటే ముద్దు. కాకి అల్లుడు కాకికి ముద్దు అందుకని ఉపన్యాసాలన్నీ ఆ పెద్ద వ్యాపారి వార్తాపత్రికలలో అచ్చయేలా చూసాడు. ఆ తరువాత అవి పుస్తక రూపంలో అచ్చేయించాడు.

పుస్తకాలు నిపుణులు వ్రాస్తేనే రాణిస్తాయి, విలువని పొందుతాయని ప్రపంచం అంతటా అనుకుంటారు. సాధారణంగా అందుకని నిపుణులే పుస్తకాలు వ్రాస్తారు కొండొకచో పుస్తకము వ్రాసినవాడే నిపుణుడన్న విపరీత సిద్ధాంతం కూడా ప్రచారంలో ఉంటుంది. అల్లా ప్రచారం ఉన్న దేశాల్లో పవిత్ర భారతదేశం ఒకటి. మన దేశంలో పాఠ్య పుస్తకాలు వ్రాయడానికి విషయ విజ్ఞానం తెలియనక్కరలేదు తీరుబడి, పలుకుబడి ఉన్న పెద్దమనిషి విదేశీ పండితుల పుస్తకాలు నాలుగు ముందేసుకుని, అందులోంచి కాపీ కొడ్తారు పరిగ్గా కాపీ కొట్టడానికి కూడా కనీసం శక్తి కావాలి పరీక్షల్లో కాపీకొట్టే విద్యార్థుల దగ్గరనుంచి అవి దిద్దే మేష్టర్ల దగ్గర్నుంచి మనందరికి తెలుసు. అయితే ఆ కనీసపు శక్తి రావ్‌సింగ్ శక్తికి మించింది. అందుకని అతను వ్రాసిన నాలుగువందల పేజీల గ్రంథరాజంలో పరస్పర విరుద్ధ భావాలని వెల్లడిచేసే భాగాలు కొల్లలుగా ఉన్నాయి. అయితే ఏం? ఆ గ్రంథం స్వదేశీ మూమెంట్ తలపెట్టిన గాంధీజీకి అంకితమిచ్చాడు. ఆయన దేశం స్వశక్తిమీద నిలబడాలనే నినాదంతో తన్ని ఉత్తేజపరిచాడని, ఆ మహనీయుడికి ఇది కేవలం ఒక తులసీదళం అని అందులో వ్రాసాడు. దాన్ని ఓ అమాత్యశేఖరుడు ఆవిష్కరించాడు. ఆయన తను ఆవిష్కరించిన పుస్తకానికి గుర్తింపు రాకపోతే తనకే అవమానం అని గుర్తించి వో ప్రభుత్వ సంస్థ ద్వారా దానికి గోల్డ్‌మెడ లిప్పించాడు, ఆ విధంగా రావ్‌సింగ్ భూ సంపద విషయంలో ఖని అని, ఎంత తవ్వినా తరగని విజ్ఞానం అతనికున్నదని కె. రావ్‌సింగ్ అంటే ఖని రావ్‌సింగ్ అని వో పెద్దమనిషి వో తేనీటి విందులో వో చెణుకు విసిరాడు. దాంతో అదే స్థిరపడి ఊరుకుంది.

రావ్‌సింగ్, తెలివితేటలని రెండు రకాలుగా విభజిస్తాడు, చదువులో తెలివి తేటలు, ప్రపంచంలో బతకడానికి కావల్సిన తెలివి తేటలు అంటూ. అతనికి రెండో రకంవి బోల్డున్నాయి. అందుకని మొదటి రకంవి మాత్రమే ఉన్న అసిస్టెంట్లని ఎన్నుకుని వాళ్ళచేత పన్చేయించుకుని తను పేరు తెచ్చుకునేవాడు. దేశంలో భూ సంపదకి సంబంధించిన మంత్రుల్ని, పెద్ద అధికారుల్ని ఏదైనా సదస్యంలో కలుసుకున్నప్పుడు వాళ్ళకి పెద్ద హోటళ్ళలో పెద్ద విందు లిచ్చేవాడు. అదంతా తరువాత తను డబ్బు సంపాదించటానికి పెట్టుబడిగా అనుకునేవాడు. పెద్ద వాళ్లందరు రావ్‌సింగ్ డబ్బు మనిషి కాదని అనేవారు. వీళ్ల ద్వారా 1960 చుట్టుపట్లకి భారతదేశం అంతటా తన సంప్రదింపుల సామ్రాజ్యం స్థాపించుకుని డబ్బు రెండు చేతులా సంపాదించటం మొదలు పెట్టాడు.

పెద్దవాళ్లని విందులతో కట్టి పడేసుకుంటే, చిన్నవాళ్లని మరో విధంగా ఆకట్టుకునేవాడు. వాళ్లకి అరచేతిలో స్వర్గం చూపించి పని చేయించుకునేవాడు. వాళ్లలో కొందరు పి. హెచ్. డి.లు ఉన్నవాళ్ళున్నారు. వాళ్ళకి వేరే సంస్థల్లో ప్రమోషన్లిప్పిస్తానని వాగ్దానం చేసేవాడు. పి. హెచ్. డి. లేని వాళ్ళకి అమెరికాలో ఫెలోషిప్స్ ఇప్పిస్తానని చెప్పేవాడు. వాళ్ళు తను ఆడుతున్న నాటకం కనిపెట్టేస్తున్నారనుకున్నప్పుడు తన వాగ్దానాలు చెల్లించుకుని, బ్రోతల్ కంపెనీలో అమ్మాయిల్ని మార్చినట్టు తన అసిస్టెంట్లని మార్చేవాడు. ఇతని నాటకం కనిపెట్టనంతకాలం వాగ్దానాలు చెల్లించకుండా, ఆశపెడుతూ పని చేయించుకునేవాడు ఎప్పుడైన తను నూరురూపాయలు సంపాదించినప్పుడు, కింద ఉద్యోగులకి తన ఖర్చు మీద కాఫీ ఇప్పించేవాడు. రావ్‌సింగ్ దగ్గర పన్చేస్తే చాలు అమెరికాలో ఫెలోషిప్స్ వస్తాయని, ప్రమోషన్స్ వస్తాయని, మొదటి రకం తెలివితేటలు మాత్రమే ఉన్న వర్గాల్లో చాలా ప్రచారం ఉంది. ఆ విధంగా రావ్‌సింగ్ ప్రభ దివ్యంగా వెలిగిపోతోంది.

1965 లో విశ్వనాథం, రావ్‌సింగ్ దగ్గర జేరాడు. విశ్వనాథం కోనసీమనుంచి వెళ్ళాడు. అతన్ని రావ్‌సింగ్ తప్పంచనా వేసాడు. సాధారణంగా ప్రపంచంలో తెలివైనవాళ్లు, తెలివైనవాళ్లలాగే తేలిపోతూ ఉంటారు. కేవలం విపరీతంగా తెలివైన వాళ్లు మాత్రమే తమ తెలివిని దాచుకోగలరు. వీళ్ల తాము తెలివి తక్కువవారన్న భ్రాంతి, తెలివైనవాళ్ళకి కలిగిస్తారు. విశ్వనాథం తెలివి తక్కువవాడని, అమాయకుడని రావ్‌సింగ్ అనుకున్నాడు.

అయితే విశ్వనాథం జేరిన కొద్ది రోజుల్లోనే రావ్‌సింగ్‌లోని అసలు సరుకెంతో నకిలీ సరుకెంతో పోల్చుకున్నాడు. రావ్‌సింగ్ అసిస్టెంట్లు వ్రాసే ప్రతి రిపోర్టుని బ్రహ్మాండంగా ఉందని మెచ్చుకుని సంతకం పెడ్తాడని పోల్చుకున్నాడు విశ్వనాథం. దాని వల్ల రావ్‌సింగ్, అసిస్టెంట్ల ప్రేమాభిమానాలు సంపాదిస్తున్నట్టు పసిగట్టాడు

రామ్‌సింగ్‌కి తప్పొప్పులు తెలియవని, బాగా లేదని అంటే బాగేమిటో చెప్పాల్సి వస్తుంది కనుక అన్నీ బాగున్నాయంటున్నాడని విశ్వనాథం అర్థం చేసుకున్నాడు. అయితే అసిస్టెంట్లు నిజంగా అద్భుతమైన రిపోర్టులు వ్రాస్తూ ఉండటంచేత రావ్‌సింగ్ బండారం బయటపడలేదని కూడా గుర్తించాడు. అయితే తనదాకా రాకపోవటంచేత ఊరుకున్నాడు.

జోకులు అవతల వినేవాళ్ళ తాహతుని మించి వెయ్యరాదు' వేస్తే అవతలవాళ్ళు అర్థం చేసుకోకపోగా అపార్థం చేసుకునే అవకాశం ఉంది. రావ్‌సింగ్ తను చాలా హాస్యప్రియుడిననుకుంటాడు. అయితే అతనికి హాస్యాన్ని అర్థం చేసుకోటంలో ఒక తాహతు ఉంది. విశ్వనాథం చేసిన పొరపాటు దాన్ని మించి జోకు వేయటం. ఒకసారి పార్టీలో మనుష్యులందరు హాస్యంగా ఉండటానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో దేవుడు కనిపిస్తే ఎవరేమి కోరుకుంటారన్న ప్రసక్తి వచ్చింది. ఆ సందర్భంలో పుసుక్కున విశ్వనాథం మర్చిపోయి 'నన్ను ప్రధానమంత్రిణి కొడుకుగా పుట్టించమని కోరుకుంటాను' అని అన్నాడు. రావ్‌సింగ్‌కి అది అర్థం కాలేదు. విశ్వనాథం, ఎల్లాగో అతని ఉద్దేశంలో తెలివి తక్కువవాడు. ఆ ధైర్యంతో 'చక్కగా ప్రధానమంత్రే అవాలని కోరుకోక, ఆ కోరికేమిటి? మా ఊళ్లో ఒకడు తను పెద్దయ్యాక పోలీసు ఉద్యోగం చేస్తానంటుండేవాడు. ఎందుకంటే వాడికి తెలిసిన పెద్ద ఉద్యోగం అదే...' అంటూ నవ్వేసాడు.

విశ్వనాథం నిజానికి ప్రధానమంత్రిణికుండే బాధ్యతలు ఏమీ లేకుండా ఆవిడకుండే వీళ్లన్నీ ఉండే ఆవిడ కొడుకుగా పుట్టాలన్నదే తన కోరిక అని తమాషాకి అన్నాడు. నెపోలియన్ కూతుళ్లు నెపోలియన్ కన్నా ఎక్కువ సుఖపడ్డారని అందరూ అనేమాట గుర్తుకువచ్చి అతను ఆమాట అన్నాడు. దానికి రావ్‌సింగ్, విశ్వనాథాన్ని పోలీసుకంటే పెద్ద ఉద్యోగం చేసిన వాడిని చూడనివాడితో పోల్చటం విశ్వనాథంకి కోపం వచ్చింది. రావ్‌సింగ్‌మీద పగపట్టాడు.

విశ్వనాథం, రావ్‌సింగ్ తోటిఉద్యోగుల మీద కాని ఖర్చు పెట్టడని, పెద్ద పెద్ద వాళ్లమీద మాత్రమే ఖర్చు పెడ్తాడని అంతకు క్రితమే అర్థం చేసుకున్నాడు. అందుకని ముందర మిగిలిన వాళ్లందర్ని పిక్నిక్‌కి బయల్దేర తీసాడు. అందులో ఒకడిని పిలిచి 'మేమందరం ఇక్కడికి నూరుమైళ్ల దూరంలో ఉన్న డామ్ దగ్గరకి పిక్నిక్‌కి వెళ్తున్నాం. మనిషికి 20 రూపాయలు అవుతుంది. మీరు, మీ భార్యాపిల్లలు రావాలని మా కోరిక' అంటూ రావ్‌సింగ్‌ని కూడా పిలవమని చెప్పాడు. ఆ మనిషి రావ్‌సింగ్‌కి రిపోర్టులు వ్రాయటంలో కుడిభుజం.

కుడిభుజం వెళ్లి రావ్‌సింగ్‌ని అడిగాడు. 'మా కారులో మా కుటుంబం వెళ్తే మాకింతకన్న చాలా చవక, కనుక రాను' అన్నాడు రావ్‌సింగ్. 'మరే' అన్నాడు కుడిభుజం.

'నీ మొహం' అన్నాడు విశ్వనాథం.

'ఎందుకు ?' అని అడిగాడు కుడిభుజం.

'పిక్నిక్‌లు లాభాలకోసం వెళ్తామా ! చవకగా వెళ్తామా ! అందరితోపాటు వెళ్తాము కాని. రావ్‌సింగ్ అసలు కారు బయటికి తియ్యకపోతే అంతా చవకేగదా ! నువ్వు ఆయన కంత గాడిదచాకిరి చేస్తావు కదా ! కనీసం ఆ విశ్వాసంతో అయినా వస్తానన్నాడా ? ఏ చీఫ్ ఇంజినీరో పిలిస్తే నూరు రూపాయలైనా వెళ్లడూ ! పైగా మరేనంటావ్' అంటూ దులిపి పారేసాడు విశ్వనాథం కుడిభుజాన్ని.

ఆల్లా అవకాశం వచ్చినప్పుడల్లా చాటునుంచి విశ్వనాథం రావ్‌సింగ్ అసలు స్వరూపం మిగిలిన కొలీగ్స్‌కి చూపిస్తూ వచ్చాడు. పాపం రావ్‌సింగ్‌కి తన వెనకాతల జరుగుతున్న గూడుపుఠాణి తెలియదు. అందుకని తన అసిస్టెంట్లు అంతా అమాయకులేనని నమ్మటం మానలేదు.

రాంసింగ్ ఆ డిపార్టుమెంటులో విశ్వనాథం జేరినప్పటినుంచి ఎక్కడ ట్యూబ్ వెల్స్ దింపితే నీళ్లు పడతాగొా కూడా సలహాలిస్తూ వచ్చాడు. ఆ విషయం తెలిసి ఓ పెద్దవ్యాపారి రాంసింగ్‌ని సలహాకోరాడు. అతనికి ప్రపంచానికి దూరంగా ఓ విలాస మందిరం ఉంది. దానికి కావలసిన నీరు బళ్లమీద పదిమైళ్ల దూరంనుంచి జేరవేస్తారు. అయితే ఈ వ్యాపారికి కొత్తగా ఏర్పడ్డ ప్రియురాలికి ఈతలు కొట్టడం సరదా. అందుకని ఆ విలాస మందిరానికి అనుబంధంగా వో చిన్న స్విమ్మింగ్‌పూల్ కట్టించు కుంటదామని ముచ్చటపడ్డాడు. ఆ సందర్భంలోనే ఆ వ్యాపారి రావ్‌సింగ్‌ని సంప్రదించాడు.

రావ్‌సింగ్ విశ్వనాథాన్ని సంప్రదించాడు. విశ్వనాథం ఆ స్థలం అంతా పరీక్షించాడు. ఒకచుక్క నీరుపడే అవకాశం లేదు. అందుకని ఎక్కువడబ్బు ఆ వ్యాపారి ఖర్చుపెడ్తే నీరు పడుతుందని రిపోర్టు వ్రాసాడు. రావ్‌సింగ్ దాన్ని తనపేరుతో పంపాడు. ఆ వ్యాపారికి నల్లధనం చాలా ఉంది. ఖర్చు పెట్టాడు. కాని ఎంత ఖర్చుపెట్టినా నీళ్లు పడలేదు. దాంతో ఆ వ్యాపారి రావ్‌సింగ్ మీద భారీయెత్తున దుష్ప్రచారం మొదలుపెట్టాడు.

సరిగ్గా అదేసమయంలో విశ్వనాథం పురెక్కించటంవల్ల ఆఖరికి రాంసింగ్ కుడిభుజం కూడా వో మైన్సు విషయంలో తప్పు రిపోర్టు పంపించాడు. పెద్ద వ్యాపారి, పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచార ఫలితంగా ఆ మైన్సు జనం మరో నిపుణుడి సలహాకూడా కోరారు క్షేమం కోసం. అతను రావ్‌సింగ్ పంపిన రిపోర్టు తప్పుల తడక అని, దాన్ని అమలులో పెట్టి ఉంటే చాలా నష్టం వచ్చేదని అన్నాడు. రావ్‌సింగ్ అసలురంగు ఆవిధంగా బయటపడింది.

నీతేమిటి ? గాడిద ఎట్టి పరిస్థితులలోను అప్రమత్తతో ఉండాలి. అంతేగాని పొరపాటున కూడా నక్కజిత్తులకి లోబడి ఓండ్ర పెట్టరాదు. పెడ్తే రావ్‌సింగ్‌కి పట్టినగతే పడుతుంది. లేకపోతే మరోనీతి ఆఫీసర్లు అసిస్టెంట్లని బాధ పెట్టరాదని.
రావ్‌సింగ్‌లాంటి వారిని పెద్దలుగా వెయ్యరాదన్న నీతి ఈ కథలో ఉందా ? ఇది పాఠకులు తేల్చాల్సిన ప్రశ్న.

**( పైవారం: పెరటిచెట్టు కథ )**